క్లుప్తంగా

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నంద్యాల(న్యూటౌన్): అవసరమైన వారికి రక్తందానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని పీఎస్సీ, కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ అన్నారు. ఈ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి వీరేంద్రబాబు మంగళవారం ఓ చిన్నారికి రక్తం అవసరమైతే శాంతిరాం ఆసుపత్రికెళ్లి ఇచ్చారు. ఈనేపథ్యంలో ఆ విద్యార్థిని ప్రిన్సిపాల్ అభినందించి రక్తదాన ఆవశ్యకతను వివరించారు. ప్రతి విద్యార్థి రక్తదానానికి ముందుకు రావాలన్నారు.

ఓటర్ల జాబితా సరిచూడండి

శిరివెళ్ల: ఓటర్ల జాబితాలను సరి చూడాలని తహసీల్దార్ జయశ్రీ అన్నారు. మంగళవారం ఓటర్ల జాబితాలపై బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జాబితాలను ఎప్పటి కప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 2002 ఓటర్ల జాబితాలను 2025 ఓటర్ల జాబితాలతో సరి చూడాలన్నారు. ఈ మధ్య కాలంలో మరణించిన వారు, శాశ్వతంగా గ్రామాలను వదిలిన వారిని గుర్తించాలన్నారు. గుర్తించిన వారి పేర్లను ప్రత్యేక నమూనాలో పొందు పరచాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. కొత్త ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియన్నారు. చేర్పులు, మార్పులు పకడ్బందీగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాఘవేంద్ర పాల్గొన్నారు.

అకౌంట్స్ పారదర్శకంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమాంతకుమార్

నంద్యాల(న్యూటౌన్): మోడల్ స్కూళ్లలో అకౌంట్స్‌ను పారదర్శకంగా నిర్వహించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రేమాంతకుమార్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కార్యాలయంలో నంద్యాల జిల్లాలోని కేజీబీవీలు, మోడల్‌స్కూల్‌లో పని చేస్తున్న అకౌంటెంట్లు, వార్డెన్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకౌంట్స్ పక్కగా నిర్వహించడంతో పాటు స్కూళ్లలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో జీసీడీఓ నాగసువర్చల, ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల బాధ్యత సచివాలయ ఉద్యోగులదే


సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్న ఎంపీడీఓ

ఉయ్యాలవాడ : పీ4 కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న బంగారు కుటుంబాల బాధ్యత గ్రామ సచివాలయ ఉద్యోగులదేనని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సూచించారు. రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీ4 రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాల విషయంలో అలసత్వం వహించరాదన్నారు. వారికి కావాల్సిన అవసరాలు ఎలా తీర్చాలి, ఇంకా ఏమి చేయాలి, ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ నాగలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రైమరీ పాఠశాలకు టేబుల్, గ్లాసులు వితరణ



నంద్యాల(న్యూటౌన్): మండలంలోని రాయమాల్పురం గ్రామం మోడల్ ప్రైమరీ పాఠశాలకు నంద్యాల పట్టణ ఉపాధ్యాయులు పబ్బతి షడ్రక్ రూ.6 వేలు విలువ చేసే టేబుల్, గ్లాసులు పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం లక్ష్మానాయక్, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నాయకులు సుబ్బన్న తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ పాఠశాలల్లో వసతుల కల్పనలో తమ వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సహాయం అందించిన షడ్రక్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబయ్య, మునిరాజు, ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ

నంద్యాల(అర్బన్): జీఎస్టీ తగ్గింపు పేరుతో దేశ ప్రజలను బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య విమర్శించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ వల్ల పేద ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. 2014లో తులం బంగారం రూ.35 వేలు ఉండగా ప్రస్తుతం రూ.1.14లక్షలకు చేరిందన్నారు. అలాగే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సలాం, ఎస్‌వైడీ ప్రసాద్, ఇబ్రహీం పాల్గొన్నారు.


నంద్యాలలో మాంగళ్యగౌరీదేవి అలంకారంలో శ్రీకాళికాంబాదేవి


బాలాజీ కల్యాణ మండపం అన్నపూర్ణాదేవిగా..


సంజీవనగర్ రామాలయంలో అష్టాదళ పాద పద్మారాధన సేవలో వెంకటేశ్వరస్వామి


దొర్నిపాడులో అన్నపూర్ణదేవిగా అమ్మవారు


ఇంజేడులో గాయత్రి దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి

దేవీ..దీవించు!


బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో మీనాక్షిదేవి, శ్రీబ్రహ్మచారిణిగా గంగాదేవి, కామేశ్వరిమాత


వీరారెడ్డిపల్లెలో పూజలందుకుంటున్న అమ్మవారు


బొమ్మలసత్రం షిర్డిసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


జగజ్జననీ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


ముత్యాలపాడు గ్రామంలో శ్రీభవానిదేవి అలంకారంలో అమ్మవారు


ఆళ్లగడ్డలోని అమ్మవారి శాలలలో అన్నపూర్ణదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

నంద్యాల(వ్యవసాయం): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజించారు. అభిషేకం, సామూహిక కుంకుమార్చనలు, హోమాలు, రథోత్సవం, లలితా సహస్రనామ పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాలపట్టణంలోని శ్రీకాళికాంబాదేవాలయంలో అమ్మవారు మాంగళ్యగౌరిగా, బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో అన్నపూర్ణ దేవిగా, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గాయత్రిదేవిగా, సంజీవనగర్ రామాలయంలో శ్రీబ్రహ్మచారిణిగా కాశీవిషాలాక్షి దేవిగా అలంకరించారు. బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో గంగా, కామేశ్వరిదేవిలు మీనాక్షిదేవి బ్రహ్మచారిణిలుగా భక్తులకు దర్శనమిచ్చారు. బొమ్మలసత్రం శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో దుర్గాదేవి బ్రహ్మచారిణిగా పూజలందుకున్నారు. జగజ్జననీ దేవాలయంలో రాహుః కాల పూజలు జరిగాయి.

శిరివెళ్ల: మండలంలో దేవీ శరన్నవ రాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. వీరారెడ్డిపల్లెలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో అవుతు కోటిరెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ జరిగింది.

రుద్రవరం: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చోళవేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు ఉదయాన్నే అమ్మవారికి నిత్య పూజలు చేశారు.

గోస్పాడు: మండలంలోని పసురపాడు గ్రామంలో దుర్గమ్మను రెండో రోజు గాయత్రిదేవిగా అలంకరించి పూజలు చేశారు.

చాగలమర్రి:మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో శ్రీమత్కన్యకాపరమేశ్వరీదేవి శ్రీభవానిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని పల్లకీపై ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ముత్యాలపాడు గ్రామ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

జగన్మాతా పాహిమాం

ఆళ్లగడ్డ: జగన్మాతా... పాహిమాం అంటూ భక్తులు అమ్మవారిని వేడుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం శ్రీమత్కన్యకా పరమేశ్వరీ దేవీ అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులను కనువిందు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెల్లవారు జామునుంచే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సర్వతోభద్ర హోమం, కుంకుమ పూజలు నిర్వహించారు.

అన్నపూర్ణగా అమ్మవారు

దొర్నిపాడు: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళారం దొర్నిపాడులో కన్యాకాపరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా మహిళలంతా పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.

గాయత్రిదేవిగా...

ఉయ్యాలవాడ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఇంజేడు గ్రామంలో చౌడేశ్వరి మాత గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నంద్యాల: జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేసి ప్రతి గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలు, పంచాయతీ సెక్రటరీలతో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. మున్సిపల్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ అధికారులు సమన్వయంతో ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటి కప్పుడు క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు. జిల్లాకు మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈలకు సూచించారు.

ఆసుపత్రిలోనే జనన సర్టిఫికెట్లు

ఆసుపత్రుల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకి వెంటనే జనన ధ్రువపత్రం జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ - ఎయిడ్స్ నియంత్రణ - నివారణ విభాగం మరియు జనన ,మరణ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఇకపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో శిశువు జననం జరిగిన వెంటనే ఆసుపత్రి ద్వారానే రిజిస్ట్రేషన్ పూర్తవ్వాలని, తల్లిదండ్రులు ధ్రువపత్రం కోసం తిరగాల్సిన అవసరం ఉండరాదన్నారు. కార్యక్రమంలో జిల్లావైద్యా ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ వెంకటరమణ, డా. శారదాబాయి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లీలావతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఈకి సన్మానం

నంద్యాల(అర్బన్): నంద్యాల జిల్లా విద్యుత్ శాఖ కన్‌స్ట్రక్షన్ ఈఈగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులుకు ఎస్‌ఈగా పదోన్నతి లభించింది. ఈనేపథ్యంలో మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయనను సన్మానించారు. ముఖ్యఅతిథి ఎస్‌ఈ సుధాకర్‌కుమార్, ఈఈ శ్రీనివాస రెడ్డి, ఏఈలు రామయ్య, శ్రీనివాసులు తదితరులు హాజరై మాట్లాడారు.

పాల ఉత్పత్తిలో గణనీయ వృద్ధి


పాడిరైతులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

దొర్నిపాడు: లింగనిర్ధారిత వీర్యం ద్వారా ఎదసూదులు వేస్తే పెయ్యదూడలు పుట్టడంతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదకు రాకుండా ఉన్న 64 గేదెలకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామన్నారు. లింగనిర్ధారిత వీర్యం ద్వారా పుట్టిన దూడలు 35 కిలోల ఉంటాయన్నారు. మామలు దూడలు అయితే 15-20 కిలోల మాత్రమే ఉంటాయన్నారు. పాలు కూడా రోజూ 20 లీటర్లకు పైగా ఇస్తాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వర్షాకాలంలో పశువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పశువులు ఆరోగ్యంగా లేక పోతే పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పశుసంవర్ధశాఖ డీడీ డాక్టర్ రమణయ్య ఆళ్లగడ్డ ఏడీ (ఎహెచ్) డాక్టర్ నాగరాజు, డీసీ వైస్ ప్రెసిడెంట్ వెంకటనాయుడు పశువైద్యులు చిన్నబాబు, మనోరంజన్ ప్రతాప్, పుల్లయ్య, చంద్రమోహన్ తదిరులు పాల్గొన్నారు.

పేదల సాధికారతకు పీ-4


మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ శివప్రసాద్

దొర్నిపాడు: పేదల సాధికారత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పీ-4 కార్యక్రమం నిర్వహిస్తుందని ఈఓపీఆర్డీ శివప్రసాద్ అన్నారు. మంగవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 738 బంగారు కుటుంబాలను ఎంపిక చేశామన్నారు. వారికి ఆర్థికంగా మరియు స్కిల్ పరంగా సాయం చేసేవారిని మార్గదర్శకులుగా గుర్తించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ రామిరెడ్డి, సచివాలయ కోఆర్డినేటర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: పీ- 4 పై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో పీ-4పై గ్రామ సచివాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఆయన మా ట్లాడుతూ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఈఓ ఆర్డీ శ్రీనివాసశర్మ, పీఆర్ ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): పీ-4 సర్వేపై సచివాలయ సిబ్బందికి మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ భవనంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన సమాచారంపై సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో కలిగి ఉండాలన్నారు.

చాగలమర్రి: రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడమే ధ్యేయంగా ప్రభుత్వం పీ -4 సర్వేను తీసుకొచ్చిందని హౌసింగ్ డీఈ విజయ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పీ-4పై శిక్షణ కార్యక్రమం జరిగింది.

రుద్రవరం: స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఎంపిక కాబడిన బంగారు కుటుంబాల జీవనోపాధి మెరుగు పరిచేందుకు చేపట్టాల్సిన విధి విధానాలపై సచివాలయ ఉద్యోగులకు మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

హరివరంలో పడకేసిన పారిశుద్ధ్యం


హరివరంలో ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

ఉయ్యాలవాడ: మండలంలోని హరివరం గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామంలోని ఓంశాంతి వీధి, నాగులకట్ట బజార్‌లలో భూ గర్భ డ్రైనేజీలు బ్లాక్ అయ్యాయి. దీంతో గృహాల్లోని వృథా నీరు కాలువల్లోకి కాకుండా రహదారులపై ప్రవహిస్తున్నాయి. ప్రధాన వీధుల్లో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో రాత్రి వేళల్లో దోమలు విలయతాండవం చేస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడుతున్నారు. పలు మార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురికి కాలువల్లో చెత్తా చెదారం తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు.

చాగలమర్రి ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా తాహెర్ హుసేన్

చాగలమర్రి: మండల డిప్యూటీ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న షేక్ తాహెర్ హుసేన్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమించారు. ఈమేరకు జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

చాగలమర్రి: ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని ముత్యాలపాడు పీహెచ్‌సీ వైద్యాధికారిణి తస్లీమా సుల్తాన అన్నారు. గొడిగనూరు గ్రామంలో మంగళవారం ఆమె ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, సీహెచ్‌ఓ వెంకటమ్మ, ఏఎన్‌ఎం విజయ కుమారి, సర్పంచ్ సంజీవరాయుడు పాల్గొన్నారు.

మోదీని ఆదర్శంగా తీసుకోవాలి

నంద్యాల(వ్యవసాయం): నేటి యువతి ప్రధాని మోదీని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం బొమ్మలసత్రం ఎస్‌పీవైరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బాల్యంలో ఎన్నో కష్టాలు అనుభవించి ప్రధాని స్థాయికి ఎదిగిన మోదీ ప్రతి విద్యార్థికి స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలముని, సుధాకర్, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వేలు పకడ్బందీగా చేయాలి

రుద్రవరం: పేరూరు గ్రామ సచివాలయంలో మంగళవారం హౌస్‌హోల్డ్ సర్వేను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీరాం మోహన్, డిప్యూటీ సర్వేయర్ వెంకటచెన్నయ్య తనిఖీ చేశారు.గ్రామంలో ఇదివరకే పూర్తి చేసిన హౌస్‌హోల్డ్ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా సరి చేసేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక



మాట్లాడుతున్న శివయ్య

నంద్యాల(న్యూటౌన్): గోస్పాడు మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. నంద్యాల పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ భాస్కరరెడ్డి వ్యవహరించారు. ఆ ఫెడరేషన్ గోస్పాడు మండల అధ్యక్షుడిగా ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దీపక్‌కుమార్, ఉపాధ్యక్షులుగా నరేష్‌కుమార్, రామచంద్రయ్య, శివనాగిరెడ్డి, విజయలక్ష్మి, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, హుసేన్‌వలి, దస్తగిరి, మంజుల, సుహాసిని, శ్రీనివాసరెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, శైలజ, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు దీపక్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

వ్యాధుల నివారణలో ఆయుర్వేదం కీలక పాత్ర


రోగులను పరీక్షిస్తున్న ఆయుర్వేద వైద్యులు

నంద్యాల(వ్యవసాయం): వ్యాధుల నివారణలో ఆయుర్వేదం కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ పోలూరు రామ్మూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద మందులు వాడడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆయుర్వేద వైద్యులు యశోద, భరద్వాజ శర్మ, ఆలీ బాష, ఐవీ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ, వెంకటకృష్ణ, ఈశ్వర్, చందన, శ్రావణ సంధ్యా, సురేష్ బాబు పాల్గొని రోగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పబ్బతి వేణుగోపాల్ విశ్వహిందూ పరిషత్ నాయకులు మోహన్ కిరణ్, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వైఎస్ రెడ్డి, పోలేపల్లి సందీప్, సుదర్శనం, మసూదన్‌రావు, సుహాసిని, చంద్రశేఖర్, శేష సాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి


డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగులకు రూ. 3 వేల చొప్పున భృతి ఇవ్వాలని, ప్రభుత్వ విభాగాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై వారు మంగళవారం డీఆర్‌ఓ రామునాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ నిరుద్యోగులకు భృతి హామీ అమలు చేయకుండా కూటమి సర్కారు తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని తక్షణమే ఫ్రీ జోన్‌గా ప్రకటించాలన్నారు. లైబ్రరీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, అలాగే ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లో భర్తీ చేయాలని, వలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించి పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్, శీను, శంకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలో గురురాజ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. గురురాజ విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రవికృష్ణ, మౌలాలిరెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.